# మీనరాశి - 2013 సంవత్సరములో మాస ఫలితాలు

**ఫిబ్రవరి 20- మార్చి 20 మధ్యలో జన్మించిన వారు ఈ రాశికి చెందిన వారు.**

**2013:జనవరి:-** ఆధ్యాత్మిక కార్యక్రమములు, దాన ధర్మములు శుభకార్య నిర్వహణ ప్రయత్నములు, వృత్తి, ఉద్యోగముల పరముగా అనుకూల వాతావరణము ఉంటుంది. ఏకపక్ష నిర్ణయములు చేశారని మీ పై అపవాదులు రావచ్చు క్రమశిక్షణ కొరకు అపనిందలు లెక్క చేయరు. రుద్ర కవచ పఠనము, అష్టమూలికా తైలముతో దీపారాధన చేయడం చెప్పదగిన సూచన. సుదూర ప్రాంతముల నుండి సమాచారం అందుతుంది. ఎప్పుడో తెగిపోయిన సంబంధములు, కొందరితో మళ్ళీ కొనసాగించ వలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఆచి,తూచి వ్యవహరించుట వలన ప్రయోజనములు చెక్కు చెదరవు. వ్యక్తిగత ఋణ విషయములు కాస్త ఇబ్బంది కలిగిస్తాయి. అదనపు ఆర్థిక భారము సూచిస్తోంది కుటుంబ సభ్యుల సహకారముతో మనశ్శాంతి లభిస్తుంది. రహస్య ప్రయాణము చేయవలసి రావచ్చును. మధ్యవర్తుల సహాయమును ఆశించుట మంచిది.

**2013:ఫిబ్రవరి:-** వృత్తి ఉద్యోగములలో స్త్రీల వలన మీ ప్రయోజనములకు ఇబ్బంది కలుగవచ్చును. చర్చలు ఫలిస్తాయి. స్థిరాస్తులకు సంబంధించి అనుకూల ఫలితములు, మానసిక సంతోషము, సంతాన పురోభివృద్ధి పై కొందరి వ్యాఖ్యానములు ఆలోచనలకు దారి తీస్తాయి. నూతన, ఆధునిక వస్తు సామాగ్రి సంప్రాప్తిస్తుంది. చేపట్టిన కార్యములు అనుకూలించగలవు. శుభకార్యములకు అధిక ధనము ఖర్చు చేస్తారు. బంధువులలో విభేదములకు మీరు కేంద్ర బిందువు కాకుండా జాగ్రత్త వహించండి. నాగసింధూరం ధరించడం మంచిది. ఇరుగు పొరుగు వారితో సఖ్యత పెంచుకొనగలరు. నీచ జన సాంగత్యము వలన కష్ట నష్టములు కలుగవచ్చును. ఆలసత్వమును విడనాడి ఉత్సాహముతో కార్య సాధన చేయండి. అనుకూల ఫలితములు పొందగలరు. భాగస్వామ్య వ్యవహారములు ఇతర లావాదేవీలు లాభిస్తాయి. సఖ్యత కోసము మరింత శ్రమించవలసి వస్తుంది. సంతాన విషయమై ముఖ్య బాధ్యతలు నెరవేర్చుతారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**2013:మార్చి:-** మధ్యవర్తిత్వ వ్యవహారములలో ఆశించిన పేరు ప్రఖ్యాతలకు బదులుగా ఇతరుల అసమర్థతకు మీరు పరోక్ష బాధ్యత వహించ వలసి ఉంటుంది. మీ దృష్టికి ఆలస్యముగా వచ్చుటచే మీ నిజాయితీని అతి కష్టము మీద నిరూపించుకోగలుగుతారు. దీర్ఘకాలికముగా అపరిష్కృతముగా ఉన్న పనులు జాయింట్ వ్యవహారములు లాభిస్తాయి. మీ నిర్లక్ష్యము వలన ముఖ్యమైన చిరునామాలు టెలిఫోన్ నెంబర్లు సమయానికి దొరకక పోవచ్చును. సంతాన విషయములో వారి విద్య గురించి చేపట్టిన కార్యక్రమములలో అభివృద్ధి కనిపిస్తుంది. సన్నిహిత వర్గములలో భేదాభిప్రాయము రాకుండా జాగ్రత్త వహించాలి. వ్యక్తిగత విషయములలో జాగ్రత్త వహించండి. మీ ప్రతిపాదనలకు ఆలోచనలకు మీ సన్నిహితుల స్పందన అనుకూలముగా ఉంటుంది. రుద్రకవచ పఠనము, నాగ సింధూరం ధరించడం శ్రేయస్కరం.

**2013:ఏప్రిల్:-** స్థిరాస్తుల కొనుగోలు పెట్టుబడిని పొదుపు చేయడం మంచిది. స్పెక్యులేషన్ లాభించదు. బంధుమిత్రులతో చర్చించిన అభివృద్ధి కార్యక్రమములు ఆచరణలోకి వస్తాయి. స్వల్ప కాల పరిచితులే అపరిమితమైన సహాయమును చేస్తారని భావిస్తారు. ఋణ సౌకర్యము లభిస్తుంది. చెవి, ముక్కు, గొంతు సంబంధితమైన చిన్న చిన్న ఇబ్బందులు చికాకు కలిగిస్తాయి. బాల్య స్నేహితులు, చిరకాల పరిచితుల నిర్ణయములను, సలహాలను అమలు చేసే ముందు నిపుణుల సలహాలను తీసుకోండి. స్థిరాస్తి వ్యవహారములలో కొన్ని నిర్ణయములు చేస్తారు. వాయిదా పడుతున్న విషయములు పరిష్కారమార్గము వైపు పయనిస్తాయి. కుటుంబ పరిస్థితులు మీ యొక్క అశాంతికి కారణము కావచ్చును. కోర్టు వ్యవహారములు ఆకస్మికముగా మీకు అనుకూలమవుతాయి. నవగ్రహ స్తోత్ర పఠనము చేయటం శ్రేయస్కరం.

www.mulugu.com

**2013 : మే**:- భూ, గృహ, వృత్తి వ్యాపారములలో మిశ్రమ ఫలితములు ఉంటాయి. స్థిరముగా చేస్తున్న ఉద్యోగము కంటే ఇతరత్రా చేయు వ్యాపారములను అభివృద్ధి పరచుకొని తద్వారా చాలా వరకు లబ్దిని పొందగలుగుతారు. మీ ఆత్మీయులను మంచి చేసుకొందామని దగ్గరకు వచ్చే రోజు వస్తుంది. చేపట్టిన పనులన్నింటిని సవ్యముగా నెరవేర్చుకో గలుగుతారు. భాగస్వాముల మధ్య భేదాభిప్రాయములు వచ్చే సూచనలు గోచరిస్తున్నాయి. వ్యక్తిగత విషయములు గోప్యంగా ఉంచడములో జాగ్రత్త వహించరు. శుభకార్య ప్రయత్నములు చేస్తారు. ఎరుపు వత్తులతో దీపారాధన చేయుట మంచిది. దూర ప్రాంత ప్రయాణ అవకాశములు స్పష్టముగా సూచిస్తున్నాయి. నాగసింధూరం ధరించటం శ్రేయస్కరం.

**2013 : జూన్**:- రాజీలేని మీ భావాలకు, పని తనానికి కఠినమైన సవాళ్ళు ఎదురవుతాయి. విలువైన భూములు, స్థలాలు కొనుగోలు చేస్తారు. శక్తి సామర్థ్యాలు లేని బలహీనమైన వ్యక్తులు రాజకీయ పరపతి వల్ల అర్హతలేని ప్రయోజనములు పొందుతారు. ఇది మీకు ఇబ్బందిని కలిగించే అంశము, ఆశ్చర్యం కలిగించే విషయముగా మారుతుంది. నీతి నిజాయితీ శక్తి సామర్ధ్యములు క్రమశిక్షణ అన్నీ వ్యర్థమని, కుల మతాల కుళ్ళు రాజకీయాలు అన్నింటిని శాసిస్తున్నాయన్న భావన వాస్తవ పరిస్థితులు నిర్వేదానికి, నిరాశకు దారి తీస్తాయి. అసమర్థులతో కలిసి అందలం ఎక్కడం కన్నా నడిచి వెళ్ళడమే మేలని భావిస్తారు. కొన్ని సిద్ధాంతాలకు తిలోదకాలు ఇవ్వడం మీ వల్ల కాదని గ్రహిస్తారు. సుదర్శన కవచం పఠించడం శ్రేయోదాయకం ఎన్ని కష్టనష్టములు ఎదురైనా మనోధైర్యంతో ముందుకు సాగుతారు.

**2013 : జూలై**:-పెద్ద స్థాయి కలిగిన వ్యక్తులు కూడా చిన్న చిన్న పనులను చేసుకోవలసి వస్తుంది. పెట్టుబడి ఖర్చు అభివృద్ధికి భవిష్యత్ ప్రణాళికలకు ఉపయోగము అవుతుంది. చూసే వారికి, సన్నిహితులకు, కుటుంబ సభ్యులకు మీ శ్రమ మాత్రమే కనిపిస్తుంది. మీరు చెబితే కాని అభివృద్ధి విషయములు మీ కార్యాలయములోని వారికి తెలియవు. కొంతమంది విదేశీ ద్రవ్యమును విశేషముగా ఆర్జించగలరు. పేరు ప్రఖ్యాతలు అధికమగును. దుష్ప్రచారములు, శత్రుపీడల మూలముగా కొంత మానసిక ఆందోళనకు అవకాశమున్నది. అష్టమూలికా తైలముతో నిత్యం దీపారాధన చేయటం చాలా మంచిది. మీ జయమే.. శత్రువుల ఓటమికి కారణమవుతుంది. మీ సేవలను, పరిజ్ఞానములను ఉపయోగించుకొను అవకాశములు సంభవము కావచ్చును.

**2013 : ఆగస్టు** :- ముఖ్యమైన కార్యక్రమములను పూర్తి చేయడానికి విశేషంగా కృషి చేస్తారు. ఫలితాలు మాత్రం అంతంత మాత్రంగానే వుంటాయి. మిత్రులెవరో, శత్రువులెవరో కొన్ని సంఘటనల వలన స్పష్టముగా ఋజువవుతుంది. ఆలస్యముగా నైనా మీ శ్రేయస్సును కోరుకునే వారిని గుర్తించగలుగుతారు. మనోధైర్యంతో దైవ బలంతో ముందుకు సాగుతారు. నిరాశ, నిస్పృహలకు ఏమాత్రం తావివ్వరు. మాసాంతంలో కొన్ని అనుకూల ఫలితాలు సూచిస్తున్నాయి. శుభకార్యాలకి సకుటుంబముగా హాజరవుతారు. బంధువులతో మిత్రులతో కలిసి అనేక విషయాలు చర్చిస్తారు. సుబ్రహ్మణ్యాష్టకం నియమనిష్టలతో పఠించటం చెప్పదగిన సూచన.

**2013 : సెప్టెంబరు** :-:- ధైర్యముతో చేయవలసిన పనిని పూర్తి చేయగలుగుతారు. వృత్తి విషయములో కొంత ఓర్పును పాటించుట అవసరము. వచ్చిన ఒక సదవకాశమును సద్వినియోగ పరచుకోగలిగితే మేలు జరుగుతుంది. వివిధ నిర్వహణలో గాని వ్యాపారములో గాని మార్పులు జరుగవచ్చును. రాజకీయములు, సంఘములు, యూనియన్‌లు మొదలగు కార్యములకు అనుకూల మాసము. వృత్తి వ్యాపారములలో మీ తెలివితేటలు బాగా ఉపకరిస్తాయి. కుటుంబ సభ్యులతో దేవాలయ దర్శన భాగ్యమునకు ఆస్కారము ఉన్నది. మిత్రుల ఒత్తిడి వలన కొంత బాధ కలుగుతుంది. మధ్యవర్తిత్వములను చేయవలసి రావచ్చును, నేర్పును చూపించండి. వాహనముల మీద ప్రయాణములను చేయునప్పుడు కొంత జాగరూకత అవసరము.

www.mulugu.com

**2013 : అక్టోబరు** :- విదేశీయాన ప్రయత్నములు, కంప్యూటరు విద్య మరియు తత్సంబంధమైన వాటికి సఫల సూచనలు గోచరిస్తున్నాయి. విదేశములో నున్న మిత్రుల నుండి కానుకలు, ధనము లభించు అవకాశము కనిపిస్తున్నది. ఒక శుభవార్తను వినవచ్చును. గ్రహ స్థితి కుటుంబ సభ్యులతో దేవాలయ సందర్శన యోగ్యతను సూచిస్తున్నది. గృహాలంకారములకు ధనమును ఖర్చు చేస్తారు. వాణిజ్య ప్రకటనలకు, ఇంటర్వ్యూలకు ప్రచురణలకు అనుకూల సమయము. నూతన వ్యాపార యత్నములను కొద్దికాలము పాటు వాయిదావేయుట మంచిది. కుటుంబ సభ్యుల ఆరోగ్య విషయములలో జాగ్రత్త వహించండి. దూరప్రాంతములను కొంత కాలము వాయిదా వేయుట మంచిది. నిత్యము అష్టమూలికా తైలముతో దీపారాధన చేయుట మంచిది.

**2013 : నవంబరు**:- అధికారులతో,సహోద్యోగులతో స్నేహభావముతో మెలగండి. వ్యాపారములో మెలగండి వ్యాపారములో వృత్తిలో మీరు చూపించే నైపుణ్యమునకు గాను మంచి అభివృద్ధిని సాధిస్తారు. విదేశీయానములకు ఉద్యోగ ప్రయత్నములకు మీరు చేసే కృషి సానుకూల పడుతుంది. బ్యాంక్ ఖాతాలను,లాకర్సును ప్రారంభించుట అనుకూలమైన సమయము. ఆధ్యాత్మిక విషయములలో మత సంబంధమైన విషయములలోనే చురుకుగా పాల్గొంటారు. మానసిక ఆరోగ్యమును కలిగి ఉంటారు. రాజకీయము, వృత్తి విద్య పన్నులు న్యాయ వ్యవహారములకు సంబంధించిన ముఖ్యమైన వ్యక్తులను కలుసుకుంటారు. భూమి, వాహన, యంత్ర గృహ సంబంధమైన కొనుగోలు ఒప్పందములు సానుకూల పడతాయి.

**2013 : డిశంబరు** :- సంతాన పురోగతిపై పునఃపరిశీలన చేసి కొన్ని కొత్త నిర్ణయాలు అమలు చేస్తారు. కుటుంబ గౌరవానికి హాని కలుగకుండా జాగ్రత్త వహిస్తారు. కనుగోలు, అమ్మకాల విషయాలు లాభిస్తాయి. పెద్ద మొత్తంలో అడ్వాన్సులు ఇచ్చి విలువైన ఆస్తుల మీద న్యాయపరమైన హక్కులు సంపాదిస్తారు. పన్నులు వసూలు చేయు అధికారుల వలన ఇబ్బందులు రావచ్చు. అయినా ..రాజకీయ పలుకుబడి ఉపయోగించరు. విందు, వినోదాలు వివాహాది శుభకార్యాలకు సకుటుంబ సపరివార సమేతంగా హాజరవుతారు. ఊహించని లాభ సూచక వార్తలు మనో ప్రశాంతతకు కారణమవుతాయి. మాట్లాడేటప్పుడు ఆచితూచి మాట్లాడండి. ఇది చెప్పదగిన సూచన. నిత్యం కాలభైరవాష్టకం పఠించండం శ్రేయోదాయకం.

www.mulugu.com